# విద్యార్థుల ప్రతిభకు, ప్రగతికి ప్రాథమిక విద్యే పునాది

**జూలై 11 తరువాయి**

**1882 హంటర్ కమిషన్ లేదా తొలి భారతీయ కమిషన్ (లేదా) ప్రథమ విద్యా కమిషన్**




- చార్లెస్ ఉడ్ చేసిన సిఫారసులను దేశంలో సక్రమంగా అమలు చేయడం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవాలో సూచించమని, ప్రాథమిక విద్యను ఏ విధంగా వ్యాపింపజేయాలో తెలియజేయమని నాటి గవర్నర్ (1882, ఫిబ్రవరి 3) వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో సభ్యునిగా ఉన్న విలియం హంటర్ అధ్యక్షతన లార్డ్ రిప్పన్ ఈ కమిషన్ ఏర్పాటు చేశారు.
- ప్రభుత్వ కృషిని ఉన్నత విద్య నుంచి ప్రాథమిక విద్య వైపు మళ్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం తన ఆదాయంలో ఎక్కువ భాగం విద్యపై ఖర్చు చేయాలి. అంటే ప్రాథమిక విద్యా వ్యాప్తికి బ్రిటిష్ ప్రభుత్వమే కృషి చేయాలి. స్వదేశీ పాఠశాలలను కూడా ప్రోత్సహించాలి.

**మాతృభాషలోనే ప్రాథమిక విద్యాబోధన**

- ప్రాథమిక విద్యలో నిత్య జీవితానికి పనికి వచ్చే భౌతిక శాస్త్రం, వ్యవసాయం, క్షేత్రగణితం మొదలైనవి బోధించాలి.
- జిల్లా, మున్సిపల్ విద్యాబోర్డులను ఏర్పాటు చేసి ప్రాథమిక విద్య బాధ్యతను అప్పగించాలి.
- ఉపాధ్యాయులకు నాణ్యతతో కూడిన శిక్షణ, విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదివి వచ్చిన భారతీయులకు ఉపాధ్యాయ నియామకాల్లో ప్రాధాన్యం, బోధన సూత్రాలు, ఆచరణ అనే పరీక్షలో ఉత్తీర్ణులైన వారినే ప్రాథమిక ఉపాధ్యాయులుగా నియమించాలి.
- ప్రతిభగల విద్యార్థులను ఉన్నతవిద్య కోసం విదేశాలకు పంపడానికి ప్రభుత్వాలు ఉపకారవేతనాలు అందించాలి.
- సెకండరీ విద్యాబోర్డులను స్థాపించాలి. ఈ పాఠశాలల బాధ్యతను భారతీయులకు అప్పగించి వారినే పర్యవేక్షకులుగా నియమించాలి లేదా సమర్థులైన ప్రైవేటు వారికి బాధ్యతలను అప్పగించాలి.
- సెకండరీ విద్య పూర్తి చేసిన వారిని ఉద్యోగానికి అర్హులుగా ప్రకటించాలి. కళాశాలల నిర్వహణ బాధ్యత విశ్వవిద్యాలయాలు చేపట్టాలి. అవసరమైన విరాళాలు ప్రభుత్వమే విశ్వవిద్యాలయాలకు ఇచ్చి ప్రోత్సహించాలి.
- స్త్రీలలో విద్యావ్యాప్తికి కృషి, పరదా పద్ధతి పాటించే మహిళలకు ప్రత్యేకవిద్య ---, మహిళ పర్యవేక్షకులను నియమించాలి.
- మతపరమైన బోధనలను పాఠశాలల్లో చేర్చకూడదు
- వెనుకబడిన వర్గాల వారికి గిరిజనులకు, స్త్రీలకు విద్యాలయాల్లో ప్రవేశం ఉచితం
- ప్రాథమిక విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన కమిషన్
- హంటర్ కమిషన్‌ను సందర్శించిన ప్రముఖులు 1. దాదాభాయ్ నౌరోజీ
- సార్వత్రిక లేదా సార్వజనీన విద్య అనే నినాదంతో ముందుకు వచ్చారు.

**2. జ్యోతిబా పులే**

- 1850 మహిళ విద్య పునర్జన్మ ఎత్తిన సంవత్సరంగా పేర్కొంటారు
- 1851లో పులే నిమ్నజాతి బాలికల కోసం పాఠశాలలను స్థాపించారు.
- మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పులే
- అంటరానితనం అనే ఉద్యమం, సత్యశోధక సమాజాన్ని స్థాపించారు
- అంబేద్కర్ వీరిని తన గురువుగా ప్రకటించుకున్నారు
- భారతప్రభుత్వం వీరిని క్రాంతికారుడు అని, మహారాష్ట్ర మార్టిన్ లూథర్ కింగ్ అని పేర్కొంటుంది
- 'బ్రాహ్మణాంచే కసబ్' వీరి రచన

**మద్రాస్ మన్రో**

- 1882 కాలంలో మద్రాసు ప్రాంతానికి గవర్నర్
- వీరు బాలికల విద్యాభివృద్ధికి ఉత్తర్వులు విడుదల చేశారు
- వీరి కాలంలో కట్టెపలకలను తఖ్తా అని పిలిచేవారు
- 1897 నుంచి 1902 వరకు ఉన్న కాలాన్ని విద్యలేని కారణంగా నిశ్శబ్ద కాలం అంటారు

**1899 - లార్డ్ కర్జన్**

- అప్పటికి భారతదేశంలో ప్లేగు వ్యాధి, కరవు ఉండటంతో విద్యా సంస్థలను మూసివేశారు
- లార్డ్ కర్జన్ 1901లో సిమ్లాలో భారతీయ విద్యపై భారతీయులు లేకుండా విద్యపై తొలి సమావేశాన్ని నిర్వహించారు
- దీనిలో 150 అంశాలను ప్రస్తావిస్తే ప్రధానమైన అంశంగా ప్రాథమిక విద్యను పేర్కొన్నారు
- అందుకే 1904లో ప్రాథమిక విద్యా వ్యాప్తికి, ఉపాధ్యాయుల నియామకానికి నిధులను కూడా కేటాయించారు.
- 1902లో థామస్‌ర్యాలీను అధ్యక్షుడిగా నియమిస్తూ విశ్వవిద్యాలయాల విద్యపై కమిషన్‌ను ఏర్పాటు చేశారు
- ఉన్న విశ్వవిద్యాలయాలు చాలు అని పేర్కొంటూ 1904లో భారతీయ విశ్వవిద్యాలయాల చట్టాన్ని తీసుకొచ్చారు.
- విశ్వవిద్యాలయాల్లో సమస్యల పరిష్కారం కోసం సెనెట్ ఉండాలని, ఉపాధ్యాయుల నియామకానికి సిండికేట్ ఉండాలని పేర్కొంటూ భారతీయులను ఉద్దేశిస్తూ ప్రభుత్వ ఉద్యోగాలకు రానివారికి ఇతర ఉద్యోగాలకు కూడా అవకాశం లేదు అని ప్రకటించారు
- గోపాల కృష్ణ గోఖలే ఈ చట్టాన్ని వ్యతిరేకించిన భారతీయుడు

**గోపాలకృష్ణగోఖలే ప్రతిపాదనలు**

- వీరు పుణె ఫెరుక్సన్ కళాశాలలో పనిచేశారు
- సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని స్థాపించారు
- ఇంపిరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని సభ్యులు అమాయకులు, నిరక్షరాస్యులు ఉన్న ప్రాంతం అభివృద్ధికి నోచుకోదు, పోటీపడలేదు అని పేర్కొంటూ 6-10 సంవత్సరాల వయస్సు గలవారికి 1-5 తరగతుల ప్రాథమిక విద్యను అందరికి ఉచితంగా అందించాలని దీని కోసం స్థానిక ప్రభుత్వాలు 1:2 నిష్పత్తిలో ఖర్చులను భరించాలని, దీని నిర్వహణ కోసం స్థానిక ప్రభుత్వాలు ట్యాక్స్‌ను విధించుకోవాలని కింది స్థాయిలో ప్రాథమిక విద్యకే ఒక శాఖ ఉండాలి, దీనికి ప్రత్యేక కార్యదర్శి ఉండాలి.
- పాఠశాలకు పంపని తల్లిదండ్రులను శిక్షించాలి.

**సయాజీ రావ్**

- 1893-94 కాలంలో గైక్వాడ్ మహారాజుగా పిలిచే సయాజీరావ్ బరోడా సంస్థానంలో ప్రయోగాత్మకంగా 1893-94 నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి 1906 కాలానికి బరోడా సంస్థానం మొత్తం సాధించాలని పేర్కొన్నారు.
- గోపాలకృష్ణ గోఖలే ప్రస్తావించిన బ్రిటిష్ చట్టాలు- 1870, 1876, 1880

**విఠల్‌భాయ్ పటేల్**

- ఈయన గోపాలకృష్ణ గోఖలే నినాదాన్ని కొనసాగించారు
- అందువల్ల 1918లో బొంబాయి మున్సిపాలిటీలో విఠల్‌భాయ్ చట్టంగా ఆమోదించారు

**బ్రిటిష్ వారి నూతన విద్యావిధానం 1913**

- బ్రిటిష్ పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించి అందరికి విద్యను అందుబాటులోకి తీసుకురావాలి.
- 1.30 లేదా 1.40 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఉండాలి
- గ్రామాలకు పట్టణాలకు వేర్వేరు విద్యా ప్రణాళికలు
- స్థానిక భాషలో నిష్పత్తులు అయి ఉండి శిక్షణ పొందిన వారినే ఉపాధ్యాయులుగా నియమించాలి. వేసవిలో శిక్షణా తరగతులు మాధ్యమిక విద్యను ప్రైవేట్ పరం చేయాలి.

**1917 శాడ్లర్ కమిషన్**

- కలకత్తా విశ్వవిద్యాలయంలో పరిపాలన సంబంధ సమస్యలు ఏర్పడటంతో లండన్ లీడ్స్ యూనివర్సిటీకి వైస్ చాన్సలర్ మైఖేల్ శాడ్లర్. అధ్యక్షుడిగా సర్ ఫిలిప్ హర్టాగ్ సభ్యుడిగా ఈ కమిషన్‌ను ఏర్పాటు చేశారు
- కలకత్తాలో సమస్యను పరిష్కరించడానికి ఢాకాలో మరో విశ్వవిద్యాలయం ఉండాలి. వైస్‌చాన్సలర్ ఫుల్‌టైం ఉండాలి.
- వీరు మిగిలిన యూనివర్సిటీలకు కూడా సూచనలను ఇచ్చారు. విద్య 10+2+3గా ఉండాలి. విశ్వవిద్యాలయాల్లో ఉన్న ఇంటర్మీడియట్ విద్యను వేరుచేస్తూ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ పరీక్షకు కారకుడు
- విశ్వవిద్యాలయాల్లో సాంకేతిక విద్య కోర్సులుండాలి
- డైరెక్టర్ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేషన్ ఉండాలి. ఇంటర్ యూనివర్సిటీ బోర్డ్‌ను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా సెనెట్‌ను - కోర్టుగా, సిండికేట్‌ను - ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌గా మార్చాలి.
- మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్ మినహా ఇతర సబ్జెక్ట్‌లను మాతృభాషలో బోధించాలి.
- ఢాకా, కలకత్తాలో యూనివర్సిటీలో విద్యా విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ఇంటర్ స్థాయి నుంచి విద్యను ఒక సబ్జెక్ట్‌గా చేర్చాలి.

**1929 హర్టాగ్ కమిటీ**

- సర్ ఫిలిప్ హర్టాగ్
- 1919లో రౌలత్ చట్టం ఏర్పాటు
- ఈ చట్టం పరితీరును పెంపొందించడానికి విద్యను కూడా ఒక అంశంగా పేర్కొంటూ 1927లో సైమన్ కమిషన్ ఏర్పాటు చేశారు.
- ఈ కమిషన్‌లోని సభ్యుడే సర్ ఫిలిప్ హర్టాగ్
- ఈయన గతంలో శాడ్లర్ కమిషన్‌లో సభ్యుడు
- ఢాకా యూనివర్సిటీలో పనిచేశారు
- భారతదేశంలో ప్రాథమిక విద్యా వ్యాప్తిలో గల అవరోధాలను గురించి అధ్యయనం చేయమని సర్ ఫిలిప్ హర్టాగ్‌ను నియమించారు.
- ఈయన కింది కారణాలను పేర్కొన్నారు
- మారుమూల గ్రామీణ ప్రాంతాలు, రవాణా సౌకర్యాలు లేకపోవడం, పేదరికం, నిరక్షరాస్యత, అనారోగ్యం, కులం, మతం, అత్యంత ప్రమాదకరమైన అడ్డంకులు అని పేర్కొంటూ వృథా, స్తబ్దతల గురించి పేర్కొన్నారు.

1. వృథా/అపవ్యయం - మధ్యలో చదువు మానేయడం. దీన్ని నియంత్రించడానికి ప్రాథమిక విద్యను తప్పనిసరి చేయడం, నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ, పర్యవేక్షకులను పెంచడం నియంత్రణలను ప్రభుత్వం బాధ్యతగా నిర్వర్తించాలి.
2. స్తబ్దత/నిలుపుదల - విద్యార్థులు ఒకే తరగతిలో ఎక్కువ కాలం కొనసాగటం. హర్టాగ్ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాల్లో ప్రమాణాలు తక్కువగా ఉన్నాయని, ఆధునిక బోధన పద్ధతులను ప్రవేశపెట్టి సమర్థవంతమైన ఉపాధ్యాయులను నియమించి వారిని ఉపాధ్యాయ వృత్తిలోకి ఆకర్షించడానికి మెరుగైన సేవా సౌకర్యాలను కల్పించాలి, వేతనాలను పెంచాలి.
- మాధ్యమిక పాఠశాలలో పారిశ్రామిక, వ్యాపార సంబంధిత కోర్సులను అందించాలి, విద్య ప్రయోజనకారిగా ఉండాలి.
- స్త్రీ విద్యావ్యాప్తికి తగిన చర్యలు తీసుకోవాలి. విశ్వవిద్యాలయాల్లో ప్రమాణాలను పెంచాలి. గ్రంథాలయాలను ఏర్పరచాలి.

**ఈయన సిఫారసులతో జరిగిన మార్పులు**

- విద్య విస్తరణ నిలుపుచేసి ఉన్నవాటిలో ప్రమాణాలను పెంపొందించాలి అని ఈయన చేసిన సూచనలను అనుసరించి 1930-37 మధ్యలో నాణ్యతలేని అనేక పాఠశాలలను మూసివేశారు.

**దుర్గాప్రసాద్**
**సీనియర్ ఫ్యాకల్టీ,**
**ఏకేఆర్ స్టడీ సర్కిల్,**
**వికారాబాద్**

**విద్య, ఉద్యోగ సమాచారం**

## సీఎస్ఐఆర్-సీడీఆర్ఐలో...

**సీఎస్ఐఆర్-సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 19
- **పోస్టులు:** డ్రైవర్, టెక్నీషియన్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** https://www.cdri.res.in

## ఓవర్సీస్ స్కాలర్‌షిప్...

**విదేశాల్లో పీజీ, పీహెచ్‌డీ చదవడానికి వెళ్లే రాష్ట్రానికి చెందిన మైనార్టీ విద్యార్థుల కోసం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ప్రకటన విడుదలైంది.**

- ఓవర్సీస్ స్కాలర్‌షిప్
- **ఏయే దేశాలు:** యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, దక్షిణ కొరియా
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత. జీఆర్ఈ/జీమ్యాట్, ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ టెస్ట్ స్కోర్. కుటుంబ వార్షికాదాయం రూ.5 లక్షలు మించరాదు
- **నోట్:** ఒక్క కుటుంబం నుంచి ఒక్క విద్యార్థి మాత్రమే అర్హులు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 7
- **వెబ్‌సైట్:**https://telanganaepass.cgg.gov.in

## ఐటీబీపీఎఫ్‌లో ...

**ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీఎఫ్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 51
- **పోస్టులు:** కానిస్టేబుల్ (టైలర్, కాబ్లర్)
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 18
- **వెబ్‌సైట్:** https://www.recuitment.itbppolice. nic.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- డీఎస్సీ: సోషల్ కంటెంట్, డీఎస్సీ, ఎస్జీటీ : ప్రాక్టీస్ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఏ నగర ప్రసిద్ధ ఉత్పత్తి లాక్ బ్యాంగిల్స్‌కు జీఐ ట్యాగ్ వచ్చింది?

**పోటీపరీక్షల ప్రత్యేకం**
**కరెంట్ అఫైర్స్**

1. చాప్‌చార్ కుట్ పండుగ ఇటీవల వార్తల్లో కనిపించింది, ఈ పండుగను ఏ రాష్ట్రం జరుపుకొంటుంది?
   1) మణిపూర్ 2) మేఘాలయ
   3) త్రిపుర 4) మిజోరం
2. 2027 సంవత్సరానికి ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌ను నిర్వహించనున్నట్లు ఏ దేశం ప్రకటించింది?
   1) జపాన్ 2) ఆస్ట్రేలియా
   3) చైనా 4) ఇండియా
3. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ కొత్త డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నైనా సింగ్
   2) దల్జిత్ సింగ్ చౌదరి
   3) రాహుల్ రాస్‌గోత్ర
   4) ఉపేంద్ర ద్వివేది
4. భారతదేశం ఏ దేశంతో కలిసి విశాఖపట్నంలో సంయుక్త నౌకాదళ విన్యాసం 'సముద్ర లక్ష్మణ' 3వ ఎడిషన్‌ను నిర్వహించింది?
   1) మలేషియా 2) మాల్దీవులు
   3) మయన్మార్ 4) మారిషస్
5. కింది వాటిలో ఏ చెల్లింపు యాప్ తన కస్టమర్‌లు వారి బ్యాంకు ఖాతాను లింక్ చేయకుండానే చెల్లింపులు చేయడానికి 'పాకెట్ యూపీఐ'ని ప్రారంభించింది?
   1) భారత్ పే 2) రాజోర్ పే
   3) యూ పే 4) మొబిక్విక్
6. ప్రపంచ సీగ్రాన్ దినోత్సవాన్ని 2024, మార్చి 1న నిర్వహిస్తారు, దీన్ని ఏ సంవత్సరంలో మొదటిసారి జరుపుకొన్నారు?
   1) 2023 2) 2022
   3) 2024 4) 2019
7. రాజకీయ నాయకుడు బ్రియాన్ ముల్రోనీ 84 ఏళ్ల వయసులో మరణించారు, ఆయన ఏ దేశ మాజీ ప్రధాని?
   1) కెనడా 2) కొలంబియా
   3) చిలీ 4) కామెరూన్
8. ఇటీవల వార్తల్లో నిలిచిన అగలేగా ద్వీపం ఏ సముద్రంలో ఉంది?
   1) పసిఫిక్ 2) అట్లాంటిక్
   3) అరేబియన్
   4) ఇండియన్ ఓషన్
9. నాలుగో ఖేలో ఇండియా యూనిర్సిటీ గేమ్స్ 2023 ఇటీవల గువాహటీలో ముగిసింది. ఏ యూనివర్సిటీ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది?
   1) చండీఘర్ యూనివర్సిటీ
   2) లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ
   3) గురునానక్ యూనివర్సిటీ
   4) జైన్ యూనివర్సిటీ
10. నాలుగు రోజుల 'తవీ పండుగ' ఇటీవల ఏ రాష్ట్రం/యూటీలో ప్రారంభమైంది?
   1) లడఖ్
   2) జమ్మూ & కశ్మీర్
   3) హిమాచల్ ప్రదేశ్ 4) ఉత్తరాఖండ్
11. కింది వాటిలో భారతదేశ జన్ ఔషధి పథకంలో చేరిన మొదటి దేశం ఏది?
   1) నేపాల్ 2) శ్రీలంక
   3) థాయ్‌లాండ్ 4) మారిషస్
12. 2023లో కింది వాటిలో ఏ దేశం ప్రపంచంలోనే అత్యల్ప సంతానోత్పత్తి రేటు 0.72ను నమోదు చేసింది?
   1) సింగపూర్ 2) దక్షిణకొరియా
   3) హాంగ్‌కాంగ్ 4) ఉత్తరకొరియా
13. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు తన కస్టమర్లకు డిజిటల్ బేకింగ్ సేవలను సులభతరం చేసేందుకు ఏ ఫిన్‌టెక్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది?
   1) పే యూ 2) జస్ట్ మనీ
   3) క్యాష్ ఫ్రీ 4) ద్వార మనీ
14. ఇటీవల విడుదలైన యూఎన్ మాజీ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ లక్ష్మీపురి తొలి నవల పేరు?
   1) Salt & Pepper
   2) Why Bharat Matters
   3) Swallowing the sun
   4) Welcome to Paradise
15. భారతదేశం ఏ సంవత్సరం నాటికి సొంత అంతరిక్ష కేంద్రాన్ని కలిగి ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు?
   1) 2035 2) 2040
   3) 2045 4) 2029
16. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఏ విమానయాన సంస్థను నియమించబడిన భారతీయ క్యారియర్‌గా ప్రకటించింది?
   1) విస్తారా ఎయిర్‌లైన్స్
   2) ఆకాశ్ ఎయిర్‌లైన్స్
   3) ఇండిగో ఎయిర్‌లైన్స్
   4) ఎయిర్ ఇండియా
17. రష్యా నుంచి ప్రయోగించిన ఇరాన్ దేశీయంగా అభివృద్ధి చేసిన ఇమేజింగ్ ఉపగ్రహం పేరు ఏమిటి?
   1) Soraya 2) Fattah-II
   3) Hater-I 4) Pars-I

18. HPCL ప్రస్తుత చైర్మన్ ఎవరు?
   1) పుష్పు కుమార్ జోషి
   2) ఎ.శ్రీకాంత్
   3) నికేష్ పటేల్ 4) అనురాధ
19. దేశంలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ నాలెడ్జ్ షేరింగ్ పోర్టల్ వినియోగంలో ఏ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది?
   1) ఏపీ 2) తెలంగాణ
   3) మధ్యప్రదేశ్ 4) ఉత్తర్‌ప్రదేశ్
20. దేశంలో ఏ రాష్ట్రం అత్యధిక మహిళా సమ్మాన్ సేవింగ్స్ ఖాతాలు కలిగి ఉంది?
   1) మధ్యప్రదేశ్ 2) కేరళ
   3) మహారాష్ట్ర 4) ఉత్తర్‌ప్రదేశ్

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 3 | 3. 2 | 4. 1 |
| 5. 3 | 6. 1 | 7. 1 | 8. 4 |
| 9. 1 | 10. 1 | 11. 4 | 12. 2 |
| 13. 4 | 14. 3 | 15. 1 | 16. 2 |
| 17. 4 | 18. 1 | 19. 1 | 20. 3 |

1. యూనివర్సల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రణాళికను ఏ రాష్ట్రం తన బడ్జెల్‌లో ప్రకటించింది?
   1) మిజోరం 2) అరుణాచల్ ప్రదేశ్
   3) నాగాలాండ్ 4) సిక్కిం
2. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?
   1) మార్చి 4 2) మార్చి 3
   3) మార్చి 2 4) మార్చి 1
3. ప్రో కబడ్డీ ప్రీమియం లీగ్ 10వ సీజన్‌లో ఏ జట్టు చాంపియన్‌షిప్ టైటిల్ 2024 గెలుచుకుంది?
   1) పుణెరి పల్టన్ 2) యూ ముంబా
   3) హర్యానా స్టీలర్స్
   4) తెలుగు టైటాన్స్
4. 2024, మార్చిలో షహబాజ్ షరీఫ్ పాకిస్థాన్‌కు ఎన్నో ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు?
   1) 23 2) 22 3) 24 4) 27
5. లారెన్స్ & టూబ్రో భారతదేశ మొదటి దేశీయంగా నిర్మించిన గ్రీన్ హైడ్రోజన్ ఎలక్ట్రోలైజర్‌ను ఎక్కడ ప్రారంభించింది?
   1) హాజిరా, గుజరాత్
   2) దోలెరా, గుజరాత్
   3) జామ్‌నగర్, గుజరాత్
   4) బారుచ్, గుజరాత్
6. ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన కోసం కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన మొత్తం ఖర్చు ఎంత?
   1) రూ.60,021 కోట్లు
   2) రూ.75,021 కోట్లు
   3) రూ.80,021 కోట్లు
   4) రూ.80,201 కోట్లు
7. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు లిమిటెడ్ పార్ట్ టైమ్ చైర్మన్ ఎవరు నియమితులయ్యారు?
   1) ఎస్.రవీంద్రన్ 2) సీఎస్ రాజన్
   3) ఎ. తనుచక్రవర్తి
   4) సుభాశ్ కుమార్ మిశ్రా
8. ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద 5 కోట్ల ఆయుష్మాన్ కార్డులను జారీ చేసిన మొదటి రాష్ట్రం ఏది?
   1) హిమాచల్ ప్రదేశ్ 2) గుజరాత్
   3) ఉత్తరాఖండ్ 4) ఉత్తర ప్రదేశ్
9. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హల్దీసింద్రీ ఎరువుల కర్మాగారాన్ని దేశానికి అంకితం చేశారు. ఈ ప్లాంటు ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఛత్తీస్‌గఢ్ 2) జార్ఖండ్
   3) పశ్చిమబెంగాల్ 4) హర్యానా
10. పుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా ఎన్ని రైల్వే స్టేషన్లు కలిసి 'ఈట్ రైట్ స్టేషన్' సర్టిఫికేట్ పొందాయి?
   1) 100 2) 50
   3) 150 4) 200
11. భారతీయ ఫార్మా ప్రమాణాలను గుర్తించిన మొదటి స్పానిష్ మాట్లాడే దేశం ఏది?
   1) ఉరుగ్వే 2) స్పెయిన్
   3) నికరాగ్వ 4) అర్జెంటీనా
12. సంవత్సరానికి 10.56 శాతం తక్కువ వడ్డీ రేటును అందించే 'స్మార్ట్ చాయిస్' గోల్డ్‌లోన్‌ను ఇటీవల ఏ బ్యాంకు ప్రారంభించింది?
   1) బ్యాంక్ ఆఫ్ బరోడా
   2) కొటక్ మహీంద్రా బ్యాంకు
   3) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
   4) ఇండియన్ బ్యాంకు
13. మూడు సెమీ కండక్టర్ల యూనిట్లను ఏ రెండు రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది?
   1) గుజరాత్, సిక్కిం
   2) అసోం, పశ్చిమబెంగాల్
   3) గుజరాత్, ఒడిశా
   4) గుజరాత్, అసోం
14. 2024, మార్చిలో ఏ దేశాన్ని భర్తీ చేయడం ద్వారా ఐసీసీ ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో భారతదేశం అగ్రస్థానంలో నిలిచింది?
   1) ఆస్ట్రేలియా 2) ఇంగ్లండ్
   3) న్యూజిలాండ్ 4) శ్రీలంక
15. ఏ నగర ప్రసిద్ధ ఉత్పత్తి లాక్ బ్యాంగిల్స్‌కు జీఐ ట్యాగ్ వచ్చింది?
   1) జైపూర్ 2) హైదరాబాద్
   3) చెన్నై 4) ముంబయి

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 2 | 3. 1 | 4. 3 |
| 5. 1 | 6. 2 | 7. 1 | 8. 4 |
| 9. 2 | 10. 3 | 11. 3 | 12. 3 |
| 13. 4 | 14. 3 | 15. 2 | |

1. పార్లమెంటు భద్రత అధిపతిగా ఎవరు నియమితులయ్యారు?
   1) అనురాగ్ అగర్వాల్
   2) అనిష్ దయాల్ సింగ్
   3) రాహుల్ రాస్‌గోత్ర
   4) రఘుబిర్ లాల్
2. నార్త్ ఈస్ట్ ఇండియా ఫిల్మ్ ఫెస్టివల్ 2024 మొదటి ఎడిషన్ ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభమైంది?
   1) మేఘాలయ 2) సిక్కిం
   3) మణిపూర్ 4) అసోం
3. హజ్ 2024 తీర్థయాత్రకు ప్రయాణించే యాత్రికులకు అవసరమైన సమాచారం, విమాన వివరాల వంటి సేవలను అందించడానికి హజ్ సువిధ యాప్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి?
   1) జి. కిషన్ రెడ్డి
   2) స్మృతి జుబిన్ ఇరాని
   3) ఎస్. జైశంకర్ 4) అనురాగ్ ఠాకూర్
4. ఏ రాష్ట్ర ప్రసిద్ధ అలంకార ఉత్పత్తి 'చండీ తారకాసి' (సిల్వర్ ఫిలిగ్రీ) భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్‌ను పొందింది?
   1) రాజస్థాన్ 2) గుజరాత్
   3) ఒడిశా 4) కర్ణాటక
5. తమిళనాడులో పురాతన పిల్లల శ్మశాన వాటికను కనుగొన్నారు. ఇది ఏ కాలానికి చెందినది?
   1) Paleolithic period
   2) Mesolithic period
   3) Medieval
   4) Neolithic

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. 1 | 2. 3 | 3. 2 | 4. 3 | 5. 4 |

1. అంతరిక్ష రంగంలో పురోగతిని పెంచడానికి భారత్ ఏ దేశంతో భాగస్వామ్యాన్ని ప్రకటించింది?
   1. రష్యా 2. బ్రెజిల్
   3. చైనా 4. బంగ్లాదేశ్
2. ఆటోమోటివ్ టైర్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1. నిధు సక్సేనా 2. కమల్ కిశోర్
   3. అభయ్ ఠాకూర్ 4. అర్నభ్ బెనర్జీ
3. రాజస్థాన్ రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   1. మార్చి 25 2. మార్చి 28
   3. మార్చి 30 4. మార్చి 31
4. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1. హన్స్ మిశ్ర
   2. రాజీవ్ కుమార్ శర్మ
   3. పీయూష్ ఆనంద్
   4. సదానంద్ వసంత్
5. విక్రమ్-1 రాకెట్ రెండో దశను ఎవరు విజయవంతంగా పరీక్షించారు?
   1. స్పేస్ -X
   2. బోయింగ్
   3. సియెర్రా స్పేస్
   4. స్కైరూట్ ఏరోస్పేస్
6. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఏ రాష్ట్రంలో పొడిగించారు?
   1. అసోం
   2. అరుణాచల్ ప్రదేశ్
   3. నాగాలాండ్ 4. 2, 3
7. 2024, మార్చిలో ప్రపంచంలో మొదటి ఓం ఆకారంలో ఉన్న ఆలయం భారత్‌లోని ఏ రాష్ట్రంలో ప్రారంభించింది?
   1. ఉత్తరప్రదేశ్ 2. రాజస్థాన్
   3. కర్ణాటక 4. తమిళనాడు

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 4 | 3. 3 | 4. 2 |
| 5. 4 | 6. 4 | 7. 2 | |

**సత్యనారాయణ**
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639